ప్రజాశక్తి
శుక్రవారం 12 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు నంద్యాల

ఎర్రటి ఎండలోనే 'ఉపాధి'

తుగ్గలి మండలం రాంపల్లి గ్రామ శివారులో ఎండలోనే ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం
- ఎండ వేడిమికి అల్లాడుతున్న కూలీలు

ఉపాధి కూలీలు ఎండలోనే పనిచేయడం తప్పడం లేదు. కూలీలకు నీడ సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు విఫలం కావడంతో కూలీలకు సౌకర్యాలు అందడం లేదు. దీంతో ఎండ వేడిమికి ఉపాధి కూలీలు అల్లాడుతున్నారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకు స్థానికంగానే ఉపాధి కల్పించేలా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలు ఎండలోనే పనులు చేయాల్సి వస్తోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా ఈ నెల 1 నుంచి ఉపాధి పనులను ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో రోజు వారీ 62 వేల మంది కూలీలు, నంద్యాల జిల్లాలో 56 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం పరిధిలో 37 గ్రామ సచివాలయాల పరిధిలో పనులు ప్రారంభించారు. అయితే ప్రస్తుతం ఎండలు ముదరడంతో పనులు చేసేందుకు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. టెంట్లు,తాగునీరు ఏర్పాటు చేయడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు. కూలీలే ఎవరికి వారు బాటిళ్లలో తాగునీరు తెచ్చుకుంటున్నారు. పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు కనీస వసతులు త్రాగునీటితో పాటు అనుకోకుండా కూలికి ఏదైనా అయితే ప్రథమ చికిత్సను అందించేందుకు మెడికల్ కిట్లు, ఎండ నుండి సేద తీరేందుకు టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా ఈ వసతులు కల్పించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో కూలీలు చేసేది ఏమీ లేక ఎర్రటి ఎండలోనే పనులు చేస్తు వడదెబ్బకు గురవుతున్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కూలీలు ఉపాధి

మిగతా 3లో

మహిళా విద్యకు మార్గదర్శకుడు ఫూలే

మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సభలో కర్నూలు కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భారతదేశంలో మహిళా విద్యను ప్రోత్సహించిన మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు ఫూలే 198 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫూలే కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు చదువు చాలా అవసరమని మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆనాడే చెప్పారన్నారు. చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. ఆయన సతీమణి సావిత్రి భాయి ఫూలేను తొలిమహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు వచ్చేలా ప్రోత్సహించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిరావు ఫూలే ఆలోచనా విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. రజకవృత్తి దారుల సంఘం, కెవిపిఎస్, యుటిఎఫ్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావు ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాలు లోపలి పేజీల్లో చూడవచ్చు.

ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులర్పిస్తున్న కలెక్టర్ సృజన

స్ట్రాంగ్ రూముల్లో భద్రతకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

సిబ్బందికి పలు సూచనలు చేస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

వార్త 2లో

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు - రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

కర్నూలు నగరం పాత ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు ముస్లిములు ఉదయం కర్నూలు నగరంలోని ఓల్డ్ ఈద్గాలో, సంతోష్ నగర్ న్యూ ఈద్గా, హజరత్ లతీఫ్ లావ్‌బాలి దర్గా మస్జిద్, ఎంపీ రియల్ గార్డెన్, మస్జిదే ఏజీబీ దేహ గుల్సన్, గౌండ మసీదు, పోలీస్ లైన్ మస్జిద్, ఈ డ్రెస్ మసీదు, మస్జిదే గఫూరియా, మస్జిదే కాలే కరీం, మెట్ కే, అది మసీదు హాలే హదీస్, జోహారాపురం కిమ్స్ రోడ్డు ఆహాలే హదీస్, పెల్లి మస్జిద్, దరాబి మస్జిద్, షామియా మస్జిద్, రోజా మజీద్ ప్రకాష్ నగర్, సలాం నగర్ మస్జిద్ అరోరా నగర్, మస్జిద్ కరీముల్లా షా ఖాద్రి గుంబద్, జామియా మసీదు, మజీద్ ఏలాల్, మస్జిద్ ఏ ఇషాకియా రోజా దర్గా మసీదులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆళ్లగడ్డ, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, బనగానపల్లె నగరాల్లోని మసీదుల్లో ఈద్ నమాజులు నిర్వహించారు. ముస్లిం సోదరులకు పలువురు ఆ లింగనం చేసుకొని

మిగతా 3లో

దువా చదువుతున్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో రంజాన్

ప్రజాశక్తి- సి బెళగల్

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిములు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు ముస్లిములు ఈద్గావద్దకు చేరుకున్నారు. పూట గడవని వారి, కడుపు నిండని నిరుపేదల బాధలు తెలుసుకొనేందుకు రంజాన్ ఉపవాస దినాలు ఉన్నాయని, ఆ తర్వాత జరుపుకొనేదే రంజాన్ పర్వదినం అని పేర్కొన్నారు. ఇక్కడే అధిక సంఖ్యలో ముస్లింలు చేరుకోగా ఎస్ఐ తిమ్మారెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది శ్రీరాములు, ఇ. శ్రీనివాసులు, భాస్కర్, సుదర్శనం లు ట్రాఫిక్ సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టారు. అనంతరం పూర్వికులకు పిత్ర సమర్పించి ఒకరినొకరు అలింగణం చేసుకొన్నారు.

దుబాయ్ సేట్ డ్రెస్ లో ఆకట్టుకున్న యువకుడు : రంజాన్ సందర్భంగా ప్రార్థన నిమిత్తం వచ్చిన ముస్లిము యువకుడు దుబాయ్ శేట్ డ్రెస్ వేసుకొని అందరిని ఆకర్శించారు. ప్రతి ఒక్కరూ ఆ యువకుడిని అలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

తుగ్గలి : మండల కేంద్రమైన తుగ్గలి,రాతన, జొన్నగిరి, హుస్సేనాపురం, రామలింగాయపల్లి,ఆర్ కొట్టాల, కడమ కుంట్ల, పెండేకల్లు ఆర్ఎస్,ఎర్రగుడి, బొంది మడుగుల గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిములు ఉదయాన్నే తమ ఆరాధ్య దైవమైన అల్లాను పూజించుటకు ఊరేగింపు ద్వారా మసీదుకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిము మత పెద్దలు రంజాన్ ప్రత్యేకతను వివరించారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సర్పంచి షేక్‌లడ్డు, కమల్ బాష, ఉపసర్పంచి అన్వర్ బాష పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ప్రజాశక్తి-పత్తికొండ : మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతిని పురస్కరించుకొని గురువారం పత్తికొండ ఎమ్మెల్యే స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశంలో అందరికీ అక్షర జ్ఞానం అందించాలని ఆకాంక్షించిన వ్యక్తి జ్యోతిరావు పూలేని కొనియాడారు. భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి తొలి ఉత్తమ ఉపాధ్యాయులు చేసిన ఘనత జ్యోతిరావు పూలేకే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, ఎంపిపి నారాయణ దాస్, టిఎండి హుస్సేన్, కరువాలు హుసేన్, పెద్దహుల్తి నాగరాజు, పోతుగలు తెలుగు వెంకటేష్, తలారి సంజన్న, తోగడ్చేడు రామచంద్రుడు పాల్గొన్నారు..

వైసిపి కార్యకర్తల దాడి అమానుషం

ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణకాంత్ శర్మపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట రామరాజు గురువారంఒక ప్రకటనలో పేర్కన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన ఏ రాజకీయ పార్టీలైన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి అమానుష చర్యలను రాష్ట్ర బ్రాహ్మణ సంఘాలన్ని ఖండించాలని అన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు కృషి

కర్నూలు ఐలమ్మ భవన్‌లో పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న గురుశేఖర్ తదితరులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కొత్త బస్టాండ్ దగ్గర ఆదిత్యలాడ్జి వెనుక వీరనారి ఐలమ్మ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి సి.గురు శేఖర్, కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు, అధ్యక్షురాలు జయమ్మ, న్యూ సిటీ అధ్యక్షుడు రాముడు, జిల్లా కమిటీ సభ్యులు సి.ఎల్లయ్య, రమణ, శేఖర్ బాబు. నగర నాయకులు కర్రెన్న, మద్దిలేటి, పరమేష్, పకీరమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కె.రాజు, జిల్లా నాయకులు రామకష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, నగర అధ్యక్షుడు అమర్ బాబులు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. సి.గురు శేఖర్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా,ఉద్యమకారుడుగా సంఘ సేవకుడిగా పూలే గుర్తింపు పొందారన్నారు. భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణ గారిని అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారని చెప్పారు. మహారాష్ట్రలోని పూణేలోని జబుర్దాలో 1827 ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించాడన్నారు. దేశం అనే దేహానికి శూద్రులు ప్రాణం రక్తనాళాల వంటి వారు అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎన్నో సేవలను అందించి మహాత్మునిగా ఘనతకెక్కాడన్నారు. ప్రతి కులానికి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పూలే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించారన్నారు. ఏరోజైతే మనిషి బానిసగా మారుతాడో ఆరోజునే అతని సద్గుణాల్లో సగభాగం నశిస్తాయన్న గ్రీకు మహాకవి హుమరు మాటల స్ఫూర్తితో శూద్ర అతిశూద్ర జాతుల విముక్తి కోసం పూలే జీవితాంతం దృఢంగా పోరాడారని చెప్పారు. దక్షిణాఫ్రికా జాతీయ ఉద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారత దేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆయనకు సమర్పించాలని నిర్ణయించుకున్న గౌరవ కానుక పూలే రచించిన మహత్తర గ్రంథం గులాంగిరి అని గుర్తు చేశారు. 1890 నవంబర్ 28న కన్నుమూశాడన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో పులే జయంతి

కర్నూలు కలెక్టరేట్ : యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిసి భవన్‌లో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిని నిర్వహించారు.యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పూలే గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఆయన చరిత్రను తప్పనిసరిగా విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, దుర్గా రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు జిల్లా నాయకులు లక్ష్మన్న సురేష్ కుమార్, రాముడు ,మారెప్ప, హనుమంతు పాల్గొన్నారు.

తుగ్గలి: తుగ్గలి, జొన్నగిరి, రాంకొండతో పాటు వివిధ గ్రామాలలో గురువారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జోతిరావుపూలే 197వ జయంతి ఘనంగా నిర్వహిం చారు. నాయకులు వెంకటేశ్వర్లు, అంజి మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితమంతా పోరాటాలు చేసి అమరులయ్యారని, అదేవిధంగా భారత దేశంలో మొదటి మహాత్మా బిరుదు పొందిన వ్యక్తి పూలే అన్నారు. పాఠ్యపుస్తకాలలో పూలే దంపతుల చరిత్రను ముద్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, పూలేకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేసారు.

బెస్త సంఘం ఆధ్వర్యంలో

కర్నూలు హాస్పిటల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కర్నూలు బి క్యాంపు సమీపంలోనీ పూలె భవన్ ఆవరణంలో ఆయన విగ్రహానికి బెస్త సంఘం సాధికారికమిటి అధ్యక్షులు పిజి. వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి బిసి సెల్ కార్యదర్శి రాంబాబు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మురళి మనోహర్,. బిసి సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాపరిషత్ : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం అని కురువ సంఘం నాయకులు అన్నారు. జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బిసి.భవన్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె. రంగస్వామి, జిల్లా నాయకులు పెద్దపాడు ధనుంజయ, కోశాధికారి కెసి.నాగన్న, నగర కురువ సంఘం అధ్యక్ష, కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణ, కె..బీచుపల్లి, కే.హరిదాసు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పూలేకు నివాళ్లు అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు సురేష్‌కుమార్, తదితరులు

పూలేకు ఘననివాళి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

మహాత్మ జ్యోతీరావుపూలే జయంతి వేడుకలను జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బిటి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బిటి నాయుడు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం అహర్నిషలు పాటుపడిన మహనీయుడు మహాత్మ జోతీరావు పూలే ఆదర్శప్రాయుడని , ఆయన ఆశయాల సాధనకోసమే పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వై. నాగేశ్వరరావుయాదవ్, రజక రాంబాబు, జె. తిరుపాల్‌బాబు, పిజి వెంకటేష్, సత్రం రామక్రిష్ణుడు, ఈశ్వరయ్య, క్రిష్ణ, గణేష్, గిత్తా క్రిష్ణ. బాలసంజన్న పి.హనుమంతరావు చౌదరి పాల్గొన్నారు.

గౌరు దంపతుల స్వగహం లో...

సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా నాలుగు శతాబ్దాలపాటు సామాజిక ఉద్యమం నడిపిన సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే. బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం, అణగారిన వర్గాలకు హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, కల్లూరు మండల నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, కల్లూరు మాదేష్ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, ఓర్వకల్లు మండల నాయకులు గోవింద్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పాణ్యం పాణ్యం విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి,మండలాల నాయకులు నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, కల్లూరు అర్బన్ నాయకులు కురువ ధనుంజయ చిన్న బీచుపల్లి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే చిప్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న డిసిసి అధ్యక్షుడు బాబురావు, తదితరులు

బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

డిసిసి అధ్యక్షుడు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. బాబురావు పేర్కొన్నారు. గురువారం స్థానిక డిసిసి కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కె. బాబురావు తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి పూలే అని కొనియాడారు. నేటి పాలకు ప్రభుత్వాలు దళితులు బడుగు బలహీనవర్గాలు మైనార్టీలను విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ కోడుమూరు నియోజకవర్గ అభ్యర్థి మురళీకృష్ణ మాజీ మంత్రి మారెప్ప, డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, పిసిసి అధికార ప్రతినిధి బి.రామాంజనేయులు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతకన్నలు పాల్గొన్నారు.

ఎర్రటి ఎండలోనే 'ఉపాధి'

మొదటి పేజీ తరువాయి... పనులు చేస్తున్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలు త్రాగునీటి ఇంటి నుండి బాటిల్లతో తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఎంత చేసినా కూడా సరైన కూలి గిట్టుబాటు ధర కావడం లేదని ఉపాధి కూలీలు వాపోయారు. రోజుకు రూ.250 నుంచి రూ.300 వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డెక్కిన ఉపాధి కూలీలు

ఆదోని మండలం పరిధిలో పాండవగల్లు గ్రామంలో ఉపాధి కూలీలు సుమారుగా 300 మందికి పైగా గురువారం ఆదోని-పెద్దతుంబలం రహదారిపై పెద్ద ఎత్తున ఉపాధి కూలీల ధర్నాలు నిర్వహించారు. గత ఏడాది అక్టోబర్ నెలలో చేసిన పనులకు బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని, వారం రోజులు పనిచేస్తే మూడు రోజులకు వేతనాలు పడేవిధంగా మస్టర్లో వేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో ఉపాధి పనులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని దీంతో ఆవేదన చెంది రోడ్డు ఎక్కామని ఉపాధి కూలీలు తెలిపారు.

చెట్టు నీడలే శరణ్యం

పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు చుట్టుపక్కల గల చిన్నచిన్న చెట్లే శరణ్యం.ఉపాధి పనులు చెరువు లలో నడవడం వలన కొన్ని కొన్ని ప్రదేశాలలో చెట్లు కూడా ఉండడం లేకపోవడంతో ఎండ దెబ్బకు గురై అనారోగ్యాల పాలవుతున్నాము.

- పాండురంగ, పాండవగల్, ఆదోని మండలం.

నాలుగు వారాల అమౌంట్ పడాలి

నేను ఎనిమిది వారాలు పనిచేశాను. ఇప్పటివరకు నాలుగు వారాలు అమౌంట్ పడింది. మిగతా నాలుగు వారాలకు సంబంధించి అమౌంట్ పడాల్సి ఉంది. ఎండ వేడిమి ఉండి కాబట్టి ఉదయాన్నే పోయి 11 గంటలకు వస్తున్నాము. గతంలో రోజుకు 270 కూలిపడేది. ప్రస్తుతం ఉపాధి కూలీ 300 కి పెంచారు. ప్రస్తుతం వారం మాత్రమే చేయడం జరిగింది. కొత్త పేమెంట్ అయితే పడలేదు.

- ఏకాశి లక్ష్మీదేవి, రాంపల్లి, తుగ్గలి మండలం.

కొత్త పేమెంటు పడలేదు

రాంపల్లి గ్రామంలో 1145 జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం ఈరోజు 475 మంది కూలి పనులు చేసుకుంటున్నారు. గత ఎనిమిది వారాలకు రావలసిన పేమెంట్ ప్రస్తుతం నాలుగు వారాలుగా పడుతున్నాయి. మిగతా నాలుగు వారాల పెండింగ్లో ఉన్నాయి. పాత వేతనాలు ఒక కూలికి రోజుకు రూ.270 పడేది. ప్రస్తుతం పెరిగిన అమౌంటు రూ.300. ప్రస్తుతం కూలి పెరిగిన తర్వాత ఒక వారం మాత్రమే పనిచేశారు. ఇంత వరకు అయితే కొత్త పేమెంటు పడలేదు.

- జూటూరు రాజు, ఫీల్డ్ అసిస్టెంట్, రాంపల్లి.

ఘనంగా రంజాన్ వేడుకలు

మొదటి పేజీ తరువాయి... బాయ్ బాయ్ అంటూ సమైక్యత భావాన్ని చాటారు. రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ముఖ్యంగా నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న పాత సంతోష్ నగర్ లో ఉన్న కొత్త ఈద్గా వద్దకు భారీ ఎత్తున తరలివచ్చి అక్కడ కేటాయించిన స్థలాల్లో మోకాళ్లపై మోకరిల్లి ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు కురాన్ను చదివి మతబోధను, రంజాన్ ప్రత్యేకతను వివరించారు. కర్నూలు నగరంలో ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్, కర్నూలు అసెంబ్లీ వైసిపి అభ్యర్థి ఎ.ఎండి.ఇంతియాజ్ అహ్మద్, టిడిపి అభ్యర్థి టిజి.భరత్, సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

వైభవంగా చౌడేశ్వరి దేవి రాయబారాది మహోత్సవం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో రాయబారాది మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు అమ్మవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహ లను ఊరేగింపు చేపట్టారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో దేవస్థానానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక వసతులను కల్పించారు. రాత్రి నిర్వహించిన పౌరాణిక నాటకాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

స్ట్రాంగ్ రూముల్లో భద్రతకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలింగ్ అనంతరం ఈవిఎంలను స్ట్రాంగ్ రూంల్లో భద్రపరిచేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల శివారు ప్రాంతంలోని ఆర్జిఎం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్లను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లలో విద్యుత్ సౌకర్యం, సీసీ టీవీ కెమెరాలను అమర్చడంతో పాటు బారికేడింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూరా బారి కేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి తదితర ఏర్పాట్లను నిబంధనల మేరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చేపట్టిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద రిసెప్షన్ సెంటర్, మీడియా సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సినీ ఫక్కీలో వ్యక్తి హత్య

- దళిత వ్యక్తిని హత్య చేసి వ్యాపారి పరార్
- మొదట ప్రమాదవశాత్తు మరణించినట్లు...
- నాలుగు రోజుల తర్వాత మిస్సింగ్ కేసుగా
- మండలంలో పలు అనుమానాలకు దారి తీసిన వైనం
- పథకం ప్రకారమే ధాన్యం వ్యాపారి దళితున్ని హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక నిర్ధారణ
- నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు

ప్రజాశక్తి - పాములపాడు

ధాన్యం వ్యాపారి సినీ ఫక్కీలో ఓ దళిత వ్యక్తిని హత్య చేసి పారార్యైనట్లు మండలంలో విస్తృత చర్చ జరుగుతోంది. వివరాల మేరకు.. పాములపాడు మండల కేంద్రంలో గ్రామానికి చెందిన ఫరూక్ బాషా గత కొన్ని సంవత్సరాలుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు వ్యాపారం నిర్వహించేవాడు. ప్రధాన రహదారిపై ఏకే ట్రేడర్స్ పేరుపై ఓ షాపులో ధాన్యం నిల్వ చేస్తూ విక్రయాలు చేస్తూనే వాడు ఫరుక్ బాషా. ఈ నెల ఒకటో తారీకు రాత్రి అతని షాపులో మంటలు ఎలాగా చెలరేగాయో తెలియని పరిస్థితుల్లో ఒక మృతదేహం మంటలో కాలినట్లుగా గుర్తించారు. ఆ మృతదేహాన్ని షాపు యజమాని ఫరూక్ బాషా కుమారుడు తన తండ్రిది మృతదేహం అని చెప్పడంతో పోలీసులు అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. ఇది ఇలా ఉండగా రెండు రోజులు గడిచిన తర్వాత చెలిమిళ్ళ గ్రామానికి చెందిన దళిత ప్రతాప్ అనే వ్యక్తి ప్రతిరోజు ఉదయం చెలిమిళ్ళ నుండి పాములపాడుకు వచ్చి ఇతరులతో రూ.ఐదు, రూ.పది అడుక్కొని తీసుకొని మద్యం సేవించి రోజు ఇంటికి వెళ్లేవాడని అయితే ఈనెల ఒకటో తారీకు నుండి అతను ఇంటికి రాకపోవడంతో ప్రతాప్ భార్య స్వరూప పాములపాడు పోలీస్ స్టేషన్లో అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మరో ప్రక్క కాలిన మృతదేహం వాట్సాప్ గ్రూప్లో గుర్తించి మృతదేహాన్ని ప్రతాపుగా భార్య స్వరూప గుర్తించడంతో పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మరోపక్క ఫరూక్ బాష రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసి దాదాపుగా కోటి రూపాయల వరకు అప్పులు ఉన్నాడని అదేవిధంగా దాదాపు కోటి రూపాయల వరకు బ్యాంకు రుణం తీసుకొని ఇన్సూరెన్స్ చేయించుకున్నాడని రుణం మాఫీ అయ్యేందుకు పక్కా ప్లాన్తో ప్రతాప్ అనే వ్యక్తిని హతమార్చినట్లు తీవ్ర చర్చ కొనసాగుతోంది. ఈ ఘటనపై పోలీసులు నిందితున్ని పట్టుకునేందుకు తీవ్ర గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదే విధంగా ఈ ఘటనలో నింది తులు ఒక్కడేనా? ఇంకా ఎంత మంది ఉన్నారు ? అన్నది పోలీస్ల విచారణలో తేలాల్సి ఉంది.ఏది ఏమైనప్పటికీ పాముల పాడులో ఈ ఘటన జరగడంపై తీవ్ర చర్చ కొనసాగుతుంది.

క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతన కలయికే రంజాన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండగని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, ఎంపిటిసి తాహిర్, ముస్లిం మైనార్టీ నాయకులు సైకిల్ షాప్ మహబూబ్ వలీ, అబ్దుల్ ఖైస్, ఆసిఫ్, కూరగాయల మహబూబ్ బాషా, పాన్ బీడ వలి, ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

IN THE COURT OF THE HON'BLE
II ADDITIONAL DISTRICT JUDGE
KURNOOL AT ADONI
E.P.No.64/2022 In O.S.No.38/2014

Upparu Kadiyala Rajkumar. ...Decree Holder
Vs
Uppari Gonabavi Allappa. ...Judgment Debtor

To

Order XXI Rule 22 Notice to J.Dr

Upparu Gonabavi Allappa s/o Late Diddi Eranna, Contractor, H.No.5/32 Upstairs, Near Someswara Talkies, Yemmiganur Town. Kurnool Dist

Whereas the above named decree holder filed E.P against you for realization of E.P amount by way of sale of E.P Schedule property. Hence you are hereby required to appear before this court On **19.04.2024 at 10.30 AM** and answer the said petition, otherwise the matter will be decide exparte

By Court Order

Sri.D.Mallikarjuna,
B.Com B.L.,
Advocate,
D.No.1/1930,
Gandhi Nagar,
Yemmiganur 518 350

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్ట్, నంద్యాల
(జూనియర్ డివిజన్) నందు
O.S.NO. 300/2022

కనమర్లపాడి సురేష్ కుమార్,
వయస్సు సుమారు 41 సం॥,
S/o. K.చిన్న పుల్లయ్య,
హిందూ, వ్యవసాయకుడు,
R/o. H. NO.17-149A, కోట వీధి,
నంద్యాల పట్టణం & మండలం,
ప్రస్తుతం నంద్యాల జిల్లా, (కర్నూలు జిల్లా). ...వాది

V/S

1.సం॥ర వెంకట కృష్ణ కుమార్,
వయస్సు సుమారు 41 సం॥, S/o: S.నారాయణ,
2.సం॥ర భవాని, సుమారు 37 సం॥,
W/O.వెంకట కృష్ణ కుమార్ హిందూ, వ్యాపారం,
పై ఇద్దరి అడ్రస్: R/0: H. No.21-205,
బాలకొండ హోల్, నంద్యాల టౌన్ & మండలం,
కర్నూలు జిల్లా. ...ప్రతివాదులు

1,2 ప్రతివాదులకు దావా సమను ప్రకటన

పైన తెలిపిన దావాలో వాది పైన తెలిపిన కోర్టు నందు ప్రామిసరీ నోట్ మొత్తము రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో కోర్టు వారు పైన తెలిపిన ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారు ఎన్ని మార్లు సమను పంపినను అందకపోవడం వలన కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా సమన్లు అందజేయవ లసినదిగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు.కావున ఈ పత్రిక ప్రకటన నోటీసు ద్వారా ప్రతివాదులు అయిన మీకు సమన్లు అందజేయడమైనది. కావున 23-04-2024 వ తేదీన పైన కనపరిచిన కోర్టు యొదుట ఉదయం 10:30 గంటలకు మీరు గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ వాదన తెలుపుకొనవలెనని తెలియజేయడ మైనది. లేని పక్షమున కోర్టువారు మీపరోక్షమున తీర్మానము చేయుదురు అని తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 23-04-2024

ఇట్లు
B.రామ మోహన్ రెడ్డి,
V.V. కృష్ణారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
నంద్యాల.
సెల్ : 8247057011

IN THE COURT OF SENIOR CIVIL JUDGE
DHONE
I.P.No.3/2024

G. DASHARATHA RAJU,
Age: 38 years, S/o.G. Lakshminarayana,
Hindu, Business R/o.H.No.13-139, down street,
Peapully village and mandal, Nandyal Dist.
Cell: 73864 20562. ...PETITIONER

-Vs-

1. RAJA RAVI KANTH, Age: 48 years, S/o.Raja Seetharamaiah, Hindu, Business, R/o.H.No.11-79, Peapully village and mandal, Nandyal Dist. Cell: 9490130962
2. BASIREDDY RAMPRASAD REDDY, Age 30 years, S/o. Basireddy Tirupal Reddy, Hindu, Business, R/o.H.No.12-18, Main Bazar, Peapully village & mandal, Nandyal Dist. Cell: 94916 31851
3. AVULA SURESH, Age :36 years, S/o.Avula Rangaiah, Hindu, Business, R/o.H.No.19/1825, Sundaraiah Colony, Gooty R.S., Gooty mandal, Anantapur Dist. Cell: 96185 69356
4. PATAN GULAB KHAN, Age 43 years, S/o.Patan Abdul Khan, Hindu, Business, R/o.H.No.1-59, B.Thandapadu village, Kurnool mandal, Kurnool Dist. Cell: 91779 34253
5. BASIREDDY BHARATH KUMAR REDDY, Age : 29 years, S/o.Basireddy Tirupal Reddy, Hindu, Business, R/o.H.No.12-18, Main Bazar, Peapully village & mandal, Nandyal Dist. Cell: 91824 83479. ...RESPONDENTS

NOTICE TO RESPONDENTS

నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామ ప్రజలకు, గుత్తి గ్రామ ప్రజలకు మరియు తాండ్రపాడు గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు ఐ.పి.లోని అర్జీదారు జి.దశరథరాజు తండ్రి లేట్ జి.లక్ష్మీనారాయణ R/O ప్యాపిలి గ్రామము, ప్యాపిలి మండలము, నంద్యాల జిల్లా. బియ్యం వ్యాపారంలో వచ్చిన నష్టము వలన తనను దివాళాదారునిగా తీర్మానము చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీ (ఐ.పి.పిటిషన్) దాఖలు చేసియున్నారు. ఇందుపైన ఎవరికైనా అక్షేపణలు ఉన్న ఎడల 12-04-2024 తేది పగలు 10-30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనగలరు. అట్లు లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-04-2024

ALA.SREEDHAR, BSc, LLB
V. RAVI PRAKASH, BA., LLB
వాదిపరము న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9396300365

దేవస్థానం వైద్యశాలకు అంబులెన్స్ అందజేత దాతలు

శ్రీశైల దేవస్థానంకు అంబులెన్స్ బహూకరణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానానికి అంబులెన్సును విరాళంగా కామినేని ఆసుపత్రి ఎండి. డా. శశిధర్ గురువారం అందజేశారు. అత్యాధునిక సదుపాయాలతో కూడిన సుమారు రూ. 50 లక్షల విలువ ఉన్న అంబులెన్సుకు ముందుగా సంప్రదాయం ప్రకారం గంగాధర మండపం వద్ద వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి పెద్ది రాజు మాట్లాడుతూ ఈ అంబులెన్స్‌లో అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉండడంతో స్థానికులకు భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు అన్నారు. అనంతరం దాతలకు స్వామి అమ్మవార్ల ప్రసాదాలను శేష వస్త్రాలను జ్ఞాపికను ఇఒ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి హరిదాసు,ప్రజా సంబంధాల అధికారి టి శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ ఎడిటర్ డా. అనిల్ కుమార్, సహాయ ప్రజా సంబంధాల అధికారి శివారెడ్డి,కామినేని ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణకారుడు జమాల్ బాషా మృతి

- ఎమ్మెల్సీ గంగుల, ఎమ్మెల్యే నాని సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

సంతాపం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల, ఎమ్మెల్యే నాని

చాగలమర్రి మండల వైయస్సార్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషా సమీప బంధువు స్వర కారుడైన జమాల్ బాషా రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నానీలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం వారు చాగల మర్రికి చేరుకొని జమాల్ బాషా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, ఉపసర్పంచ్ షేక్ సోహెల్ , ఎంపీటీసీ ఫయాజ్, వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అంజి కుటుంబాని ఆదుకుంటాం

- కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని బలపాలపల్లి గ్రామానికి చెందిన డోన్ నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిక్కిలి అంజి బుధవారం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న టిడిపి డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం బలపాలపల్లి వెళ్లి పిక్కిలి అంజి (ఆంజనేయులు) మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం కార్యకర్త అంజి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వీరితోపాటు బేతంచెర్ల మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు తమ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహన రాష్ట్ర కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఎరుకల చెరువు శివ, పోలూరి రాఘవరెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి, రామనాథం, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంజి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

పూలే ఆశయాలను సాధిద్దాం

నందికొట్కూరు : నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

కొత్తపల్లి : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నివాళులు అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - విలేకరులు

నందికొట్కూరు : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాదిద్దాం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని కేజీ రోడ్డు నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి చింతకుంట కురుమూర్తి, నందికొట్కూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగులుటి గోకారి, నందికొట్కూరు జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షులు శివమణి సీనియర్ బిసి సంఘం నాయకులు పాలూరు శ్రీనివాసులు,వెంకటరాముడు భాస్కర్ తదితరులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పగిద్యాల మండలం అధ్యక్షులు బలరాము డు శ్రీనివాసులు, నారాయణ, సిపిఐ రమేష్, స్వాములు, కుమార్, దినేష్, శ్రీను,చక్రధర్, శంకర్ ,రైతు సంఘం వెంకటేశ్వర్లు, రాజగోపాల్గారు, ప్రతాప్,రాజు, రంగస్వామి, వికలాంగుల సంఘం నాయకులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- కస్టమ్స్ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్

పాములపాడు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కస్టమ్స్ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా పాములపాడు మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ఎల్ గోపాల్, ప్రముఖ డాక్టర్ బిసి సంఘం నాయకులు డాక్టర్ నాగన్న, బీసీ సంఘం నాయకులు గట్టు శంకర్ గౌడ్, బత్తుల సంజీవ రాయుడు, రాయపాటి గోవిందు, చౌడయ్య, దళిత సంఘాల నాయకులు ఎలీషా, అంకన్న,అబ్రహాము, దేవ భక్తుడు, నాగరాజు, కేశవులు, రవి, బాలస్వామి, శివలింగం, షర్ఫుద్దీన్ అలీ వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలేకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న షర్ఫుద్దీన్ అలీకి ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల బీసీ సంఘం, దళిత సంఘాల, నాయకులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండిపెంటలో స్థానిక భగత్ సింగ్ కాలనీ నందు పూలే చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు వై.ఆశీర్వాదం, మండల అధ్యక్షుడు వై. శీను, పి. మల్లికార్జున,ఎస్.కె. గుజర్, పి వై ఎల్ నాయకుడు రమేష్, ప్రగశీల మహిళా సంఘం నాయకురాలు శివాని,అచ్చమ్మ, కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకురాలు కే.మల్లమ్మ తదితరులు నివాళ్లు అర్పించారు. **కొత్తపల్లి :** కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్ సంపత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ తదితరులు కొత్తపల్లి మండలంలోని సింగరాజుపల్లి పెద్ద గుమ్మడాపురం గ్రామాల్లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గుమ్మడాపురం గ్రామ సర్పంచ్ నక్క విజయకుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాము, హరి యాదవ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మల్లె ఎలీషా, ఆత్మకూరు తాలూకా కమిటీ అధ్యక్షులు పెరుమాళ చింతలయ్య, ఉపాధ్యక్షులు సగినేల రవికుమార్, ప్రధాన కార్యదర్శి పాతకోట భాస్కర్, పెరుమాల కేశవులు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లెల కృష్ణారెడ్డి, సుగులూరి రాజగోపాల్, ప్రసాదు, సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు డేవిడ్ అధ్యక్షతన మండల కేంద్రంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ శివ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య రాజు మాట్లాడారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చాగలమర్రి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘ జిల్లా నాయకులు సల్లా నాగరాజు ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా (టైలర్ బాష), ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు కశినేని ఓబులేసు, సిమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బాల దస్తగిరి, సభ్యులు సుబ్బ రాయుడు, శ్రీనివాసులు, సమ్మద్, సుధాకర్ రెడ్డి, మోహన్ క్రిష్ణ పాల్గొన్నారు. **వెలుగోడు :** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ కరెస్పాండెంట్ డా.ఇమ్మానియెల్ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాందాస్, ఆర్.ఎం.పి. నాగశేషులు పూలే విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. లాయర్ రవి, బి.సి. నాయకులు నాగేశ్వరరావు, అంకన్న, నాగన్న, భాస్కర్ గౌడ్, రిటైర్డు ఉద్యోగి ఏసురత్నం పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి సురేష్ బాబు, గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ (దేవుడు) ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ మెంబర్ వెంకటసుబ్బయ్య, బీసీ సంఘం నాయకులు హుస్సేనాపురం శేషుడు యాదవ్, శేష గంగినేని సుధాకర్ యాదవ్, శ్రీకాంత్, తేజ, సుమంత్, నాగరాజు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న వేల్పుల ఆనంద్ కుమార్

బండి ఆత్మకూరు : పూలే చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న నేతలు

నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయుని పేట గ్రామానికి చెందిన 30 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో గురువారం చేరారు. తిమ్మానాయని పేట బొడ్డెమ్మ గారి హాజీ బాషా, ముఖ్యబాయ్ గారి హాజీ బాషాల ఆధ్వర్యంలో దూదేకుల ఆటో దస్తగిరి, గడేకారి మాబు, దొడియం దస్తగిరి, దొడియం మాబు, సిలుం బాషా, ఎర్రగుడి హుస్సేన్ వలి, నందిపాడు మహబూబ్ వలి, అంకిరెడ్డిపల్లి పెద్దకుళ్లాయి, అంకిరెడ్డిపల్లి చిన్న కులాయి, అబ్దుల్, అచ్చు కట్ల మహమ్మద్, దొడియం నబి రసూల్, గౌస్, శాలన్ బాషా, కాలయ్య గారి కిషోర్, సుల్తాన్ బాయి గారి హుస్సేన్ వలి, దూదేకుల బాల హుసేని, ఆకుల హాజీ భాష, దూదేకుల హాజీ వలి, షాజహాన్, గాజుల అమీర్ హుస్సేన్ తదితరులకు బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. అందరూ కలిసి 40 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుళ్లదుర్తి గ్రామం నుండి 80 కుటుంబాలు టిడిపిలోకి :** కోవెలకుంట్ల మండలం గుళ్ళదుర్తి గ్రామానికి చెందిన 80 కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారికి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి సీనియర్ నాయకుడు టిడిపిలోకి

ఆళ్లగడ్డ : వైసిపి సీనియర్ నాయకులు బండి లక్ష్మీ నరసయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి, ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌ల సమక్షంలో లక్ష్మీ నరసయ్య కుటుంబం టిడిపిలోకి చేరింది. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ టవిడిపి విధివిధానాలు, తమ నాయకత్వం నచ్చి బండి లక్ష్మీ నరసయ్య కుటుంబం టిడిపిలో చేరారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పడకండ్ల రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ శూలం నరసింహులు, అనంత రామ సుబ్బారెడ్డి, బాలీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన బండి లక్ష్మీ నరసయ్య కుటుంబం

పేదల ఆర్థికాభివృద్ధే జగన్ అజెండా

- కాటసాని శివ నర్సింహారెడ్డి

ప్రజాశక్తి - గడివేముల

పేద ప్రజల ఆర్థిక అభివృద్ధే అజెండాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని వైసిపి యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి అన్నారు. గురువారం నాడు పెసరవాయి గ్రామంలో ఇంటింట ప్రచారంలో యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డికి గ్రామ వైసిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి, రాజారెడ్డి పాల్గొని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గని శివానందరెడ్డి, పుల్లయ్య, అనిల్ కుమార్ రెడ్డి, బండపల్లి రమేష్, మద్దిలేటి రెడ్డి, డాక్టర్ నిరంజన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కుమార్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెసరవాయి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి

అడుగంటుతున్న బెల్డోన జలాశయం

- రోజురోజుకు తగ్గిపోతున్న నీరు
- ఐదు గ్రామాలకు సరఫరా అవుతున్న తాగునీరు
- ప్రజాప్రతినిధులకు, అధికారులకు ముందు చూపు లేదని ప్రజల ఆవేదన

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని బెల్డోన జలాశయం అడుగంటుతోంది. వేసవి కావడం, జలాశయం నుంచి ఐదు గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తుండడంతో నీరు రోజురోజుకు తగ్గిపోతోంది. ప్రజాప్రతినిధులకు, అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్లనే జలాశయం అడుగంటుంతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

అడుగంటుతున్న జలాశయం

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చుపెడుతున్నాయి. వేసవి ప్రారంభమయ్యేలోపు ప్రతి గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామంలోనూ శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడం లేదని ప్రభుత్వాలపై మండిపడుతున్నారు. మండలంలోని బెల్డోన గ్రామంలో జలాశయం ఉంది. ఈ జలాశయం విస్తీర్ణం 3.63 లక్షల క్యూబిక్ మీటర్లు. చిప్పగిరి మండలంలోని బెల్డోన, నగరడోన, తిమ్మాపురం, నేమకల్లు, సంగాల గ్రామాలకు బెల్డోన జలాశయం నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ముందు చూపు లేక జలాశయంలో తగినంత నీరు నిల్వ చేసుకోకపోవడం శోచనీయమని ప్రజలు మండిపడుతున్నారు. వేసవి వచ్చేలోపు తగినంత నీరు ఉంచుకోవాలని తెలిసినా అధికారులు అలసత్వం వహించడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఎప్పటి నుంచో వేసిన బోర్లలో నీరు ఇంకిపోవడంతో బోర్లు కూడా అడుగంటాయని తెలుపుతున్నారు. గ్రామాల్లో ద్విచక్ర వాహనాలు, ఎద్దుల బండ్లు ఉన్న వారు తోటల్లో, ఎక్కడ నీరు దొరికితే అక్కడికి వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేకపోవడం సిగ్గుచేటని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రస్తుతానికి బెల్డోనకు మాత్రమే నీరు అందిస్తున్నాం

- ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మనోహర్, చిప్పగిరి

బెల్డోన జలాశయం నుంచి ఐదు గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాలని ఉంది. ప్రస్తుతం నాలుగు గ్రామాలకు గతంలో ఎప్పుడో వేసిన పైపులైన్లు సరిగా పని చేయలేకపోవడంతో నీరు వదిలినా సరిగా సరఫరా కావడం లేదు. జలాశయంలో తగినంత నీరు కూడా లేనందున ప్రస్తుతానికి బెల్డోన గ్రామం వరకే నీటిని సరఫరా చేస్తున్నాం.

విరుపాక్షి గెలుపునకు కృషి

- వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి గెలుపునకు కృషి చేస్తామని టిడిపి నుంచి వైసిపిలో చేరిన వారు పేర్కొన్నారు. గురువారం చిప్పగిరిలో టిడిపి నుంచి 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి పేదకూ సంక్షేమ పథకాల అందేలా కృషి చేసినందుకు నియోజకవర్గంలో విరుపాక్షి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. గురు బాలగోపాల్, గురు రాముడు, గురు రాము, కొక్క రామాంజినేయులు, కొండ పెద్దన్న వైసిపిలో చేరిన వారిలో ఉన్నారు. మాజీ కన్వీనర్ ఓబులేసు, వాల్మీకి మండల అధ్యక్షులు లోకనాథ్ పాల్గొన్నారు.

కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరుపాక్షి

సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తత అవసరం

- సెబ్ నోడల్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులు పెద్ద హరివాణం, బాపురం వద్ద అప్రమత్తంగా ఉండాలని సెబ్ నోడల్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్, సబ్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెబ్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కోడ్ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు స్టేషన్, చెక్ పోస్టుల పనితీరును పరిశీలించి పలు సూచనలు ఇచ్చామన్నారు. ఇతర రాష్ట్ర మద్యం, స్టాక్ పాయింట్స్‌ను గుర్తించి వాటిపై దాడులు జరిపి సీజ్ చేయాలని సూచించామన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ మద్యంపై విస్తృత దాడులు జరపాలని సూచించారు. **ఆలూరు** : కర్ణాటక సరిహద్దులో ఉన్న మార్లమడికి, క్షేత్రగుడి చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెబ్ అనంతపురం డిప్యూటీ కమిషనర్ టి.విజయశేఖర్ మాట్లాడారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, నాటుసారా, బెల్ట్ షాపులపై దాడులు మరింత విస్తృతం చేయాలని ఆలూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్‌కు సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆలూరులో రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారి

'తుంగ' తీరంలో టిడిపి ప్రచారం

- అభివృద్ధి కోసం టిడిపికి ఓటెయ్యండి
- టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం తుంగభద్ర నదీతీరంలో టిడిపి ప్రచారం జోరుగా సాగింది. గురువారం టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆంధ్ర సరిహద్దు తుంగభద్ర నది ఒడ్డున మేలిగనూరు గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. మేలిగనూరు, నదీచాగి, కుంభాలనూరు, కుమ్మలనూరు క్యాంపు, మురళి, గుడికంబాలి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కురువ సామాజిక వర్గం, వాల్మీకి సామాజిక వర్గం రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు టికెట్లను కేటాయించారని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఈ రెండు సామాజిక వర్గాలు ఓట్లు అధికంగా ఉన్నాయని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తుంగభద్ర నది ఒడ్డునే ఉన్న గ్రామాలకు సాగు, తాగునీరు అందించలేని అధికార పార్టీ నాయకులను ఓడించాలని తెలిపారు. జిల్లాలోని అత్యధిక వలసలు వెళ్లే నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి, ఉపాధి అవకాశాలు పెంచి వలసలను నివారిస్తామని హామీఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య, గుడిసె కృష్ణమ్మ, సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, చిన్న, రామలింగ, దర్గా మౌలా, కురువ వీరేష్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న వీరభద్రగౌడ్

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్

ప్రజాశక్తి - హాలహర్వి

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్రగౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని బాపురం, పచ్చరపల్లి, జె.హోసల్లి, అమృతాపురం, సిద్ధాపురం, బల్లూరు గ్రామాల్లో బి.వీరభద్ర గౌడ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తెర్నేకల్ వెంకప్ప ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించి టిడిపి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వీరభద్ర గౌడ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇచ్చి అభివృద్ధిని కోల్పోయామని తెలిపారు. ప్రజలందరూ గమనించి రాబోయే ఎన్నికల్లో టిడిపికి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతామని హామీఇచ్చారు. బాపురం గ్రామంలో సర్పంచి భాగ్యలక్ష్మి, నాగేంద్ర టిడిపిలో చేరారు. వారితో పాటు 60 కుటుంబాలు టిడిపిలో చేరాయి. హాలహర్వి మండల కన్వీనర్ సుధాకర్, హనుమంతు రెడ్డి, పాల్ రెడ్డి, గుండయ స్వామి, రాజన్న స్వామి, హాలహర్వి సర్పంచి మల్లికార్జున, అసుండీ శ్రీధర్, మారుతి, మాజీ ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు.

చెక్‌పోస్టులపై నిఘా ఉంచండి

- డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - హొళగుంద

రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులపై నిఘా ఉంచాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సిఐ, ఎస్ఐలకు సూచించారు. గురువారం మండలంలోని కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు మార్లమడికి చెక్‌పోస్టును పరిశీలించి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా అక్రమ మద్యం, లెక్కలేని నగుదును తరలించకుండా వాహనాలపై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని సూచించారు. సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పెద్దయ్య నాయుడు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి ఒక సైనికునిలాగా పని చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి కోరారు. గురువారం గోనెగండ్లకు చెందిన రజక కులస్తులు సుమారు 30 కుటుంబాలు బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బీసీలకు పెద్ద పీట వేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం టిడిపి అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీసీ నాయకులకు మెజారిటీ సీట్లు ఇచ్చి బీసీల పక్షపాతిగా చంద్రబాబు నిలిచారని చెప్పారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి చంద్రబాబు నాయుడు బీసీలకు అండగా నిలిచారని తెలిపారు. తెలుగు యువత గోనెగండ్ల మండల అధ్యక్షులు రంగస్వామి నాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఎన్‌వి.రామాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు పూజారి చంద్రశేఖర్, పోలకల్ వెంకటేశ్వర్లు, మైనార్టీ అధ్యక్షులు బేతాళ బడేసాబ్, జి.చంద్రయ్య పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న బీవీ

కేక్ కట్ చేస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

ముస్లింలతో రుణానుబంధం తీర్చలేనిది

- మాజీ ఎమ్మెల్యే బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే, బనగానపల్లె టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిలు ముస్లిం సోదరులతో కలిపి రంజాన్ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలతో రుణానుబంధం తీర్చలేనిదన్నారు. వారితో ఉన్న బంధాన్ని ఎవరూ చెరపలేరని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచి బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు కాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, వార్డు మెంబరు టిప్ టాప్ కలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, ఖాదర్ భాష, హర్షద్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సుంకులమ్మ తిరుణాల

ప్రజాశక్తి - సంజామల : మండలంలోని కానాల గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా గురువారం సుంకులమ్మ తిరుణాల వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సంజామల, కొత్తపల్లి, అల్లూరు, కానాల, మంగపల్లి, లింగందిన్నె, గిద్దలూరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

నాగటూర్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు : మండలంలోని నాగటూరు గ్రామంలో ఓబుల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, బ్రహ్మం రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో బాబు సూపర్ సిక్స్ పథకాలను నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జయ సూర్య ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, లక్ష్మన్న, వెంకటరమణ, రమేష్, బాబు, కురువ శేఖర్, పగడం శేఖర్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఎమ్మెల్యే నాని శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చాగలమర్రి

రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు సోదరీమణులకు రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం చాగలమర్రిలోని జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్ స్వగృహంలో ఇచ్చిన రంజాన్ విందులో హాజరై నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. బాబూలాల్ ఆధ్వర్యంలో వారిని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల ఎంతో పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ సోహెల్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వైసిపి నాయకులు కార్యకర్తలు, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్నమాజీ ఎమ్మెల్సీ గంగుల ,ఎమ్మెల్యే నాని

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మండు టెండలను సైతం లెక్క చేయక నెల రోజుల పాటు కఠోర ఉపవాసాలు చేసి భక్తిని చాటుకున్న ముస్లిం సోదరులు గురువారం జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 9 గంటలకు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాలలోని భీమవరం దారిలో ఉన్న మస్జీద్ ఏ ఆల్ ఫుర్ ఖాన్ ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎపిపిఎస్‌సి మెంబర్ డాక్టర్ నౌమాన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాలలో మత సామరస్యానికి ప్రతీకగా ప్రజలు కలిసి మెలిసి జీవించాలని వారు కోరారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సాయిబాబా నగర్‌లోని ఈద్గాలో ముస్లిములు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఈద్గా నగర్‌లోని ఈద్గాలో, అవుకు మెట్ట సమీపంలో ఎస్సార్బీసీ కాలనీ నందు నూతనంగా నిర్మించిన ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్ ఉల్ ఫిత్ర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుకలలో ప్రముఖ న్యాయవాది, షేక్ ముస్లిం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, భానుముక్కల ముస్లిం సోదరులు నూరుల్ హాసన్ మసీదు కమిటీ సభ్యులు సయ్యద్ బాబా, రఫీ, మౌలానా షాబుల్లా తదితరులు పాల్గొన్నారు. **సంజామల :** సంజామల, పేరుసోముల, అల్వకొండ, నొస్సం, గిద్దలూరు, కానాల, ఆకుమల్ల, కమలపురి, ముదిగేడు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. **ఆళ్లగడ్డ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆళ్లగడ్డలోనిపాత మసీదు, దివ్యజ్ఞాన మందిరం నుంచి ముస్లిం సోదరులందరూ తక్బీర్ చదువుతూ లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అక్కడ వేలాదిమంది ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ ప్రార్థన అనంతరం మత పెద్ద, ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సాదిక్ రంజాన్ పండగ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లిం సోదరులు ఎల్లప్పుడూ ఐకమత్యంగా ఉండాలన్నారు.. ఈ సందర్భంగా పాలస్తీనా ముస్లింల కోసం దువా చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గా వద్ద పట్టణ సిఐ రమేష్ బాబు, పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లతో పాటు కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లి, తుమ్మలపెంట, తిమ్మనాయన పేట గ్రామాలలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. **అవుకు :** అవుకు పట్టణంలో ముస్లిం సోదరులు నమాజ్ కొండ వద్దకు అధిక సంఖ్యలో తరలి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. **రుద్రవరం :** మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మృతి చెందిన పెద్దల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్థన చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల టర్నింగ్‌లో ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, అతని తనయుడు కార్తీక్ రెడ్డి సోదరుడు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ రణధీర్. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు కఠోర దీక్షతో 30 రోజులపాటు ఉపవాసాలు ఉంటూ ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి మతసామరస్యం వర్ధిల్లాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు ఏ.సురేంద్ర, డి. రామ్ నాయక్, నాగేశ్వరావు, సి. వెంకటేశ్వర్లు, వీరన్న, కలిముల్లా, బి.ఎస్ వలి, మహమ్మద్, వైసిపి నాయకులు సయ్యద్ మీరు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్. కౌన్సిలర్ మారుబోతుల విజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు బన్నూరు రామలింగారెడ్డి. శివప్రసాద్ రెడ్డి. జెట్టి వేణుగోపాల్ తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. **ప్యాపిలి :** మండలంలో రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలో ఉదయం 7 గంటలకు కిందిగేరి నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకొని ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ, హాఫిజ్ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం హాఫిజ్ రంజాన్ ప్రాశస్త్యాన్ని వివరించారు. **నందికొట్కూరు :** నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముర్తుజావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, షకీల్ అహ్మద్, సౌదీ చాంద్బాషా, తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఈద్గా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **చాగలమర్రి :** స్థానిక అరబ్ మసీదు నుండి ముస్లిం సోదరులందరూ అడ్డవాగు వద్ద ఉన్న ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ ప్రార్థన అనంతరం మత పెద్దలు ఖురాన్లోని విషయాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద రూరల్ సిఐ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ రమణయ్య ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. **వెలుగోడు :** మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలోని ఈద్గాలో ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైసీపీ నాయకులు దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి మదీనా షంషీర్, ఎంపిపి లాలం రమేష్, జడ్పిటిసి అమీరున్ బి, సర్పంచ్ జయపాల్, అడ్వకేట్ ఆసిఫ్ అలి ఖాన్ టిడిపి నాయకులు మోమిన్ రసూల్, ఎస్ డి పి ఐ నాయకులు హుస్సేన్, అవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోనిఈద్గాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలో ప్రముఖ వ్యాపారవేత్త రబ్బాని గ్రూప్ అధినేత అల్-హజ్-హాజీ మాబ్ సాహెబ్, కుటుంబ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్లు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతు ముస్లింల పరమ పవిత్రమైన రంజాన్ పర్వదినం ప్రేమ మానవత్వం, త్యాగానికి ప్రత్యేకంగా నిలుస్తుందని ముస్లిం మైనార్టీ సీనియర్ నేత రబ్బానీ గ్రూప్ అధినేత అల్-హజ్-హాజీ మహబూబ్ సాహెబ్ అన్నారు. **పాములపాడు:** మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు విజయసింహారెడ్డి, మధుసూదన్ రావు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. **పగిడ్యాల :** మండలంలోని ఈదు ఉల్ ఫితర్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం గురించి ఖురాన్ గ్రంథం గురించి మత పెద్దలు వివరించారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **మిడుతూరు:** మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, ఖాతా రామచంద్ర రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. **గడివేముల :** మండలంలో అన్ని గ్రామాలలో రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మత గురువులతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబసభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.

నంద్యాల కలెక్టరేట్ : ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు : శుభాకాంక్షలు అందజేస్తున్న సిపిఎం నాయకులు

శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శిల్పా, భువనేశ్వర్ రెడ్డి కార్తీక్ రెడ్డి

శుభాకాంక్షలు అందజేస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు

నందికొట్కూరు టౌన్ : ఆలింగనం చేసుకుంటున్న దృశ్యం

పాములపాడు:ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ఆలింగనం చేసుకుంటున్న దృశ్యం

ఆళ్లగడ్డ : ప్రసంగిస్తున్న మతపెద్దలు

మిడ్తూరు : శుభాకాంక్షలు తెలుపుతునన నేతలు

ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ప్యాపిలి : ఆలింగనం చేసుకుంటున్న ముస్లిం సోదరులు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఆదోనిలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న దేవిశెట్టి ప్రకాష్

హోళగుందలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న విరుపాక్షి

చిప్పగిరిలో మత పెద్దను సన్మానిస్తున్న సర్వర్ ఖాన్

ప్రజాశక్తి - ఆదోని

నియోజకవర్గంలో గురువారం రంజాన్ పండగ వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని 60 మసీదుల్లో నమాజ్ నిర్వహించినట్లు పట్టణ ఖతిబ్ సాబ్ జునేద్ హాష్మి తెలిపారు. పట్టణంలోని షాహి జామియా మసీదు, పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలకు వేలాదిమంది ముస్లింలు హాజరయ్యారు. మసీదులో ఖతిబ్ సాబ్ జునేద్ హాష్మి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ప్రపంచంలోనూ, దేశంలోనూ, రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ, ఆదోనిలోనూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఉండాలని ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసంలో 30 రోజులపాటు చేసిన ఉపవాస దీక్షలను విరమించారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆదోని పెద్ద మసీదు నిర్వహణ కమిటీ ఛైర్మన్ సౌదీ రావుఫ్ సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవిశెట్టి ప్రకాష్ పెద్ద మసీదుకు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మసీదు నిర్వహణ కమిటీ ఛైర్మన్ సౌదీ రావుఫ్ ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కూడా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జామియా మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ నియాజ్ అహ్మద్, జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజిబ్ అహ్మద్ హాజరయ్యారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. **ఆదోని (రూరల్)** పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు కొత్త వస్త్రాలు ధరించి ఉదయం ఈద్గాలు, మసీదులకు వెళ్లి నమాజ్ చేశారు. పట్టణంలోని మసీదుల ప్రాంగణాలు కళకళలాడాయి. మండలంలోని పెద్దతుంబలం, పెద్దహరివాణం, మండిగిరి, జాలమంచి, ఢణాపురం, నారాయణపురం, సంతేకుడ్లూరు, నాగనాథనహల్లి గ్రామాల్లో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **చిప్పగిరి**లో బంబం స్వామి దర్గా దగ్గర రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్గా దగ్గర మత బోధకుడు సయ్యద్ హర్షిత్ ఖాద్రీ ఖురాన్ ప్రవచనాలు బోధించారు. కో ఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్ ఆధ్వర్యంలో మత బోధకుడు సయ్యద్ కాద్రీని ఘనంగా సన్మానించారు. నేమకల్లులో ముస్లింలందరూ కొత్త వస్త్రాలు ధరించి స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న ఈద్గాలో మత బోధకుడు గడ్డం వలీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నేటితో ముగియడంతో మత బోధకులు వారితో అలింగనం చేసుకున్నారు. **కౌతాళం**లో ఈదుల్‌- ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కౌతాళం, ఎరిగేరి, హాల్వి, కామవరం, బదినేహాళ్, కుంటనహల్, ఉపరహాల్, రౌడూరు, బాపురం, గుడికంబాళి, చూడి గ్రామాల్లో రంజాన్ వేడుకలను నిర్వహించారు. కౌతాళంలో జామియా మసీద్, మదిన, నురాని, మజీద్ ఏ అక్స నుంచి ఈద్గా మైదానానికి వెళ్లి నమాజ్ చేశారు. పాలస్తీనా ముస్లింలకు కష్టాలను తొలగించాలని, మంచి వర్షాలు కురవాలని దువా చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో నమాజ్ నిర్వహించారు. రంజాన్ సందర్భంగా నమాజ్ నిర్వహించిన ముస్లింలకు వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి, సర్పంచి పాల్‌దినకరన్, మాజీ సర్పంచి అవతారం శుభాకాంక్షలు తెలిపారు. **దేవనకొండ**తో పాటు కరివేముల, గుండ్లకొండ, కొట్టాల, పి.కోటకొండ, తెర్నేకల్, ఈదుల దేవరబండ గ్రామాల్లో రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవనకొండలో జామియా మసీద్ నుంచి ప్రధాన రహదారుల గుండా ఈద్గా మైదానానికి వెళ్లి నమాజ్ నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. **మంత్రాలయం**లోని పాత ఊరిలో ఉన్న జామీయ మసీదులో పేష్ ఇమామ్ ఖాజా బందేనమాజ్ అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి పురవీధుల గుండా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఈద్గా వరకు ర్యాలీగా వెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా సిఐ ఎరిషావలీ ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దలు గాజుల బాష, సాబ్ జాన్, నూరు అహ్మద్, ఫక్రుద్దీన్, ఖాజా హుస్సేన్, నన్నే సాబ్, పింగాణి ఖాజా, సాబువలీ, అక్బర్ వలీ, బాష, రఫీ, చాంద్, నూర్ పాల్గొన్నారు. **హోళగుంద**లో ఉదయం 6 గంటల నుంచి ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. **ఆలూరు** మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఈద్గాలో ముస్లింలు రంజాన్ జరుపుకున్నారు. పట్టణంతో పాటు హత్తి బెళగల్, మొలగవల్లి, హులేబీడు, అరికేర, కురువల్లి, కమ్మరచేడు గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలూరు ఈద్గాలో మత గురువులు అబ్దుల్ రజాక్, గులాం సవహర్ రంజాన్ పండగ విశిష్టతను వివరించారు.

ఆదోనిలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

కౌతాళంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

ఆదోనిలో

ప్రచారంలో పాల్గొన్న మురళీ మోహన్ రెడ్డి

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- వైసిపి మండల ఇన్‌ఛార్జి మురళీమోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని వైసిపి మండల ఇన్‌ఛార్జి పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా, పేదల అభివృద్ధి కోసమే సంక్షేమ పాలన చేపట్టామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. గురువారం కోసిగిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక, సాయిబాబా గుడి కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగోసారి బాలనాగిరెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, మాజీ జడ్‌పిటిసి దలవాయి మంగమ్మ, హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు మహంతేష్ స్వామి, జగదీష్ స్వామి, ముకుంద కృష్ణమూర్తి, ప్రవీణ్ కుమార్, దొడ్డి నరసన్న పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

- టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి ఆది నుంచి అటు పార్టీకి, ఇన్‌ఛార్జీ అయిన తనకు వెన్నంటే నిలబడిన ఆదోని పట్టణ, గ్రామీణ ప్రాంత పసుపుదళం కార్యకర్తలతో శుక్రవారం జెబి గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మీనాక్షి నాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో టిడిపి ప్రయాణంలో నాయకులు, కార్యకర్తల ద్వారా ఎన్నో వేల మంది కుటుంబ సభ్యులు వరంగా దొరికారని తెలిపారు. ఆదోనిలో తన గ్రూపు కేడర్ అంటే ఏమిటో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అధిష్టానానికి, మిగతా పార్టీలన్నింటికీ తెలుసని అన్నారు. తనపై ఇంతటి అభిమానాన్ని, ప్రేమను పెంచుకున్న తన కార్యకర్తలు, శ్రేణులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పార్థసారథి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పరిచయ వేదిక కార్యక్రమానికి తన గ్రూపు అందరూ హాజరు కావాలని కోరారు.

టిడిపితోనే మైనార్టీల సంక్షేమం

- టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్

ప్రజాశక్తి - నందవరం

టిడిపితోనే ముస్లిం, మైనార్టీల సంక్షేమం సాధ్యమని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్, జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి తెలిపారు. గురువారం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి హయాంలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చామని తెలిపారు. దుల్హన్ పథకం కింద నిరుపేద మహిళల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ముస్లిం, మైనార్టీల కోసం ప్రత్యేకంగా టిడ్కో ఇళ్ల కూడా చేపట్టినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వడంలో విఫలం చెందారని విమర్శించారు. టిడిపి నాయకులు మస్తాన్, వలీ, రెహ్మాన్, రఫిక్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న నాగరాజ్ గౌడ్, పుష్పవతి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని యుటిఎఫ్ నాయకులు కొనియాడారు. గురువారం పూలే జయంతి వేడుకలను స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.నారాయణ, రాష్ట్ర నాయకులు ఎన్.నాగమణిలు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాలకు పూలే అండగా నిలిచారని తెలిపారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం నింపి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేశారని చెప్పారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. నాయకులు జె.ఎల్లప్ప, బి.రాఘవేంద్ర, మల్లారి నాగరాజు, నరసింహులు, శంకరయ్య, వై.రామాంజనేయులు, ఎం.రాజు, చంద్రపాల్, శంకర్ నాయక్, శ్రీనివాసులు, జి.బాబు, రవికుమార్, సుధాకర్, విజయ్ కుమార్, రంగన్న, సంజన్న పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో ఉన్న వైసిపి కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. యుగంధర్, బుట్టా నాగరాజ్, నక్కలమిట్ట శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, రవికుమార్ రెడ్డి, రాజు, ప్రభాకర్, ఆచారి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. రూరల్ సిఐ మోహన్ రెడ్డి, నక్కలమిట్ట శ్రీనివాసులు, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, డాక్టర్ కామళే గణేష్, ఎస్.ప్రతిభ భారతిలు అంబేద్కర్, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సేవలో భాగంగా 120 మందికి పేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు సింగనేటి నరసన్న, కుమ్మరి నాగరాజు, ప్రసాద్, మనోహర్, ఎస్.రాజు, అనిల్, పెద్దయ్య, తిరుపతన్న, వినోద్ కుమార్, డానియేల్, మహానంది, రాజేష్ పాల్గొన్నారు. **ఆదోని**లోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మాట్లాడారు. పేదల అభ్యున్నతికి పాటుపడిన సామాజిక సంస్కర్తల దార్శనికుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఆదోని జిల్లా సాధన కమిటీ కన్వీనర్ పి.కోదండ, బీసీ ఫెడరేషన్ తాలూకా నాయకులు దేవిశెట్టి ప్రకాష్, పట్టణ ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు, పట్టణ గౌరవ సలహాదారుల డాక్టర్ యు.సోమశేఖర్, కపటి వీరభద్ర, బి.మల్లేశ్వరప్ప, బి.సంజీవ్, ఎం.కల్యాణ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎమ్మిగనూరులో చీరలు పంపిణీ చేస్తున్న సిఐ, ఆల్ఫ్రెడ్ రాజు

పనులు చేసినా వేతనాల్లేవ్...

కర్నూలులో వైసిపికి షాక్

ఎమ్మెల్యే బంధువు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాంగ్రెస్‌లో చేరుతున్న రెహ్మాన్ అలీఖాన్

కర్నూల్ నియోజకవర్గం లో అధికార వైసిపికి గట్టి షాక్ తగిలింది. ప్రస్తుత కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సమీప బంధువు రాయలసీమ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రెహమాన్ అలీఖాన్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయన ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సమీప బంధువు కూడా అయినప్పటికీ అధికార పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం పట్ల పెద్ద చర్చనీయాంశమైంది. గత కొన్ని రోజులుగా డాక్టర్ రెహన్ అలీఖాన్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మంతనాలు జరిపారు. అయితే ప్రస్తుతం కర్నూలు నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థి ఇంతియాజును గెలిపించాల్సిన బాధ్యత కూడా కర్నూలు ఎమ్మెల్యే పై అధిష్ఠానం పెట్టింది. ఇప్పుడు ఎమ్మెల్యే సమీప బంధువే కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల వైసిపిలో గందరగోళం నెలకొంది.

సెలవు రోజున పన్ను వసూలు కౌంటర్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈ నెలాఖరులోపు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏక మొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. సెలవుదినాల్లో సైతం ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని, అందులో భాగంగా గురువారం కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కౌంటర్లు పని చేస్తున్నాయని, పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్పొరేషన్ మేనేజర్ ఎన్. చిన్న రాముడు తెలిపారు.

పెద్దమ్మ అవ్వస్వామి విగ్రహం ఊరేగింపు

ప్రజాశక్తి-తుగ్గలి

మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో గురువారం పెద్దమ్మ అవ్వ స్వామి విగ్రహాన్ని గ్రామస్తులు మేళతాళాలతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించి పూజలు చేశారు. గ్రామంలో నూతనంగా పెద్దమ్మ స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠను చేయనున్నారు. కొత్త విగ్రహం ఏర్పాటు చేయడంతో ఇప్పటికే గ్రామంలో బంధుమిత్రులు అధిక సంఖ్యలో రావడంతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది.

రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న సుల్తాన్

రాతిదూలం పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తుగ్గలి

మండల పరిధిలోని హుస్సేనాపురంలో రంజాన్ సందర్భంగా రాతి దూలం పోటీలను సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో పోటీలను చూడడానికి దూరప్రాంతం వెళ్లేవారని ప్రస్తుతం అన్ని గ్రామాల్లో పండుగలకు, పబ్బాలకు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల వల్ల గ్రామాలలో నూతన ఉత్సాహం ఏర్పడుతుందన్నారు. రాతి దూలం పోటీలలో పాల్గొన్న ఎడ్ల జతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల ఆవేదన
కర్నూలు జిల్లాలో రూ 24.57 కోట్లు పెండింగ్
పనులకు మొ గ్గు చూపని కూలీలు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఉపాధి కూలీలకు చేసిన పనులకు వేతనాలు సరిగ్గా విడుదల కావడం లేదు. ఈఏడాది జనవరి నెల నుండి కూలీలు చేసిన పనులకు ఇప్పటివరకు వేతనాలు సరిగ్గా విడుదల కావడం లేదు. ఒక్కో కూలికి దాదాపుగా ఐదారు వారాలకు సంబంధించిన వేతనాలు విడుదల కావాల్సి ఉంది. వేతనాలు సరిగ్గా రాకపోవడంతో కూలీలు కూడా పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. కర్నూలు జిల్లాలో దాదాపుగా 5 లక్షల మంది వ్యవసాయ నిరుపేద కూలీలు ఉన్నారు. జిల్లాలో దాదాపుగా జనవరి మాసం నుండి ఏప్రిల్ మొదటి వారం వరకు రూ. 24.57 కోట్లు నిధులు విడుదల కావాల్సింది. ప్రస్తుతం మన జిల్లాలో రోజువారిగా 1.25 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేవలం రోజువారీగా 62 వేల మంది కూలీలు మాత్రమే పనులకు హాజరవుతున్నారు. వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత కూలీలకు గ్రామాల్లో ఎలాంటి పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లేందుకు సిద్ధమవుతారు. ఉపాధి హామీ పనులు హాజరు కావాలని అధికారులు ఓవైపున ప్రచారం చేస్తున్నారు. చేసిన పనులకు ఇప్పటివరకు వేతనాలు విడుదల కాకపోవడంతో కూలీలు పనులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు సంబంధించిన నిధులను సరిగ్గా విడుదల చేయడం లేదు. ఉపాధి హామీ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం కోత విధిస్తూ వస్తోంది .కూలీలకు చెల్లించాల్సిన వేతన బకాయిలను చెల్లించేందుకు నిధులను విడుదల చేయకపోవడం పట్ల పనులకు కూడా రోజురోజుకీ తగ్గిపోతున్నాయి. వేతనాలు రెగ్యులర్ గా చెల్లిస్తే పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరుగుతుందని ఉపాధి హామీ చట్టం అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలి
కె.వి.నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ఉపాధి కూలీలకు దాదాపుగా మూడు నెలల వేతనాలు విడుదల చేయలేదు. గ్రామాల్లో ఉపాధి పనులు లేకపోవడంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగంగానే నిధులను తగ్గించేస్తుంది. నిధులను వెంటనే విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

వేతనాలు ఇస్తే పనులకు వస్తాం
ఎం సుబ్బమ్మ ఈ తాండ్రపాడు గ్రామం కర్నూల్ మండలం

ఉపాధి పనులకు వెళ్లి నాలుగు వారాలకు సంబంధించిన వేతనం ఇప్పటివరకు ఒక్క పైసా రాలేదు. వేతనాలు తమకు సక్రమంగా చెల్లిస్తే తప్పనిసరిగా పనులకు కూడా వెళతాం.

వేతనాల కోసం ఎదురు చూస్తున్నాం
కాశమ్మ శకునాల గ్రామం ఓర్వకల్ మండలం

ఉపాధి పనులకు రావాలని అధికారులు చెబుతున్నారు. చేసిన పనులకు వేతనాలు ఎప్పుడు విడుదలవుతాయో అడిగితే చెప్పడం లేదు. జనవరి నుండి ఇప్పటి వరకు చేసిన పనులకు డబ్బులే రాలేదు. నాలుగు వారాలు చేసినా, ఆరు వారాలు చేసినా పనులకు మాత్రం వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదు.

వేతనాలు జమ అవుతున్నాయి
అమర్నాథ్ రెడ్డి ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ

ఉపాధి హామీ కూలీలు చేసిన పనులకు సంబంధించిన వేతనాలు ఇప్పుడు జమ అవుతున్నాయి. గత వారం రోజులుగా అన్ని మండలాల్లోని ఉపాధి కూలీలకు చేసిన పనులకు సంబంధించిన వేతనాల నిధులు విడుదలకావడంతో నేరుగా బ్యాంకు ఖాతాలకే జమవుతున్నాయి.

హోరా హోరీగా వైసిపి, టిడిపి ప్రచారాలు

ప్రజాశక్తి - ఆవుకు

అవుకు మండలంలో ఎన్నికల వేడి రోజు రోజుకు పెరుగుతోంది. టిడిపి, వైసిపిలు అభ్యర్థులను ఖరారు చేయడంతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు కుటుంబ సభ్యులతో సహ ప్రతిరోజు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో అవుకు మండలం కీలకం కావడంతో అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారాలను వేగవంతం చేశారు. ప్రజలను తమ తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. దీంతో ఇరు పార్టీల మధ్య రాజకీయం రసవత్తరంగా మారుతోంది. గత ఎన్నికల్లో వైసిపికి అవుకు మండలం నుంచి మెజారిటీ రావడంతో ఈసారి టిడిపి మెజారిటీ సాధించేందుకు పావులు కదుపుతోంది. దివంగత ఎమ్మెల్సీలు చల్లా రామకృష్ణారెడ్డి, చల్లా భగీరథ రెడ్డిలు మరణించిన తర్వాత అవుకు మండలంలో సరైన నాయకత్వం లేకపోవడంతో అభ్యర్థులు ప్రజలను ఆకట్టుకునేందుకు మరింతగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని ద్వితీయ శ్రేణి నాయకులు వైసిపిని వీడి టిడిపిలో చేరుతుండడంతో ఆ పార్టీలో అలజడి నెలకొందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి కొద్ది రోజుల నుండి పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండటం, మరోవైపు దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి కూడా పార్టీ ప్రచారాల్లో పాల్గొనక పోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా అవుకు మండలం మెజార్టీ ఇరు పార్టీలకు కీలకం కానుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

రంజాన్ ప్రార్థన సందర్భంగా తాగునీటిని ఏర్పాటు చేసిన ఎంపిపి

ఎంపిపి ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో రంజాన్‌ను పురస్కరించుకొని ప్రార్థనలకు విచ్చేసిన ముస్లిములకు కర్నూలు ఎంపిపి వాసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచితంగా మంచినీళ్ల, అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిములు బాయి బాయి అంటూ సమైక్యత భావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

లొద్దిపల్లె మాజీ సర్పంచి, 80 కుటుంబాలు టిడిపిలో చేరిక

గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరుతున్న లొద్దిపల్లె సర్పంచి, తదితరులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : పాణ్యం నియోజవర్గం ఓర్వకల్లు మండలం లొద్ది పల్లె గ్రామ మాజీ సర్పంచి వైసిపి నాయకులు వైసి పుల్లారెడ్డితో పాటు 80 కుటుంబాలు గౌరు చరిత,వెంకట రెడ్డి సమక్షంలో గురువారం టిడిపిలో చేరారు. వారందరికి గౌరు దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరిన భక్త ఒకేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, మధు, సుబ్రమనేశ్వర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, కృష్ణ, పవన్, లక్ష్మన్న, వేణుగోపాల్ చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల నాయకులు పాలకోలను సుధాకర్, రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగి రెడ్డి, కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, లొద్దిపల్లె గ్రామ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు. ఓర్వకల్లు మండల కేంద్రంలో 15 వైసిపి ముఖ్యమైన కుటుంబాలు ఆపార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో చేరాయి. వీరిని గౌరు దంపతులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు . పార్టీ లో చేరిన వారు చెన్నూరు భాస్కర్ రెడ్డి, కాశిరెడ్డి వెంకటరామిరెడ్డి చెన్నూరు రమణారెడ్డి, పటేల్ మాధవరెడ్డి, తోట శ్రీరాం రెడ్డి, రొక్కం నారాయణరెడ్డి చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పాణ్యంవాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగి రెడ్డి, మండల నాయకులు రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.